క్లుప్తంగా

శివాజీ విగ్రహం ఆవిష్కరణ



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బసవలింగ అవధూత మహారాజ్

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని దానంపల్లి గ్రామ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని మల్లయ్యగిరి దేవుల మండి పీఠాధిపతి బసవలింగ అవధూత మహారాజ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం శివాజీ ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పేరు ప్రతిష్టలు పొందారన్నారు. శివాజీ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం దాతలకు సన్మానం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ బజరంగ్‌దళ్ ధర్మ ప్రచార ప్రాంత కన్వీనర్ సుభాష్‌చందర్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రముఖ్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు మానయ్య, వెంకటరెడ్డి, జోగిరెడ్డి, రామిరెడ్డి, సత్యం, నాగేందర్, తుల్జారాం, రమేష్, అశోక్, శ్రీను, యాదగిరి, మధు, ప్రవీణ్, చంద్రశేఖర్, వెంకటేశం, యాదగౌడ్ పాల్గొన్నారు.

రేపు వాలీబాల్ టోర్నమెంట్

సదాశివపేట(సంగారెడ్డి): మండల పరిధిలోని కొనాపూర్ గ్రామంలో పట్లోళ్ల శివనాగప్ప మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ పట్లోళ్ల చంద్రశేఖర్, సభ్యులు పట్లోళ్ల నందీశ్వర్, ధీరజ్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలో వాలీబాల్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి బహుమతిగా రూ.25వేలు, ద్వితీయ బహుమతిగా 15 వేల నగదు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ అధ్యక్షుడు రాహుల్, ఫౌండేషన్ నిర్వాహకులు పవన్‌పాటిల్, అఖిల్, రఘు, నిఖిల్ పాల్గొన్నారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న విద్యార్థులు

నారాయణఖేడ్: సోచ్ అంధుల సేవా సంస్థకు నారాయణఖేడ్ బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు రూ.25వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. పాఠశాలలోని విద్యార్థులు మూడు రోజులుగా విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సేకరించిన నిధులను సంస్థకు పంపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, సిబ్బంది విజయ్, ఈశ్వర్, లక్ష్మణ్, సిద్ధు, నిర్మల పాల్గొన్నారు.

పశుపోషకులకు మాత్రలు పంపిణీ



మాత్రలను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని నాగన్‌పల్లిలో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 750 గొర్రెలు, 310 మేకలకు అవసరమైన వైద్యం చేసి మాత్రలను పశుపోషకులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి, నివారణపై పోషకులు అవగాహన కలిగి ఉండాలని, పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పశుపోషకులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

నారాయణఖేడ్: సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నారాయణఖేడ్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం బెంచీలను బహూకరించారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండటం కోసం పది బెంచీలను బహూకరించినట్లు సత్యసాయి సేవాసమితి జిల్లా కన్వీనర్ శంకరప్ప తెలిపారు. ఈ సందర్భంగా శంకరప్పను సర్పంచ్ శోభావతి, జాగృతి జిల్లా నాయకులు అరుణ్‌రాజ్, పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

పటాన్‌చెరు టౌన్: సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో తప్పనిసరిగా నాణ్యత పాటించాలని కార్పొరేటర్ కుమార్‌యాదవ్ అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో జీహెచ్‌ఎంసీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కాలనీవాసులు ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై నజర్

- గెలిచిన నెల రోజుల్లోనే ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమీక్షలు
- అధికారులకు సూచనలు, అభివృద్ధిపై ప్రతిపాదనలు
- విద్య, వైద్యంపై ప్రధానంగా ఫోకస్
- ఖేడ్ పట్టణాభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష



ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి (ఫైల్)

నారాయణఖేడ్: ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన పట్లోళ్ల సంజీవరెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై తన మార్క్‌ను చూపేందుకు వేగవంతంగా చర్యలు ప్రారంభించారు. గెలిచిన నెల రోజుల్లోనే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆయా శాఖలపై అధికారులతో ఇప్పటికే రెండుసార్లు సమీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా జిల్లాకు చెందిన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను ఆహ్వానించి వైద్యపరంగా చేపట్టాల్సిన అభివృద్ధిపై వైద్యాధికారులతో కలిసి సమీక్షలు సైతం నిర్వహించారు.

అధికారులకు దిశానిర్దేశం

నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులతో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేపట్టడమే కాకుండా పథకాలు అర్హులకు అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఆస్పత్రుల మెరుగుకు చర్యలు

నిత్యం రోగుల తాకిడి ఉండే కంగ్టి, పెద్దశంకరంపేట పీహెచ్‌సీలను కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌గా మార్చడం, కరస్‌గుత్తి, హన్మంత్‌రావుపేట్ పీహెచ్‌సీ స్థాయి పెంపుపై మంత్రికి విజ్ఞప్తి చేశారు. డెలివరీలు అధికంగా జరిగే సిర్గాపూర్ పీహెచ్‌సీలో సిబ్బంది నియామకం, ఖేడ్ ఏరియా ఆస్పత్రిలో సౌకర్యాలు, సిబ్బంది ఖాళీల భర్తీకి మంత్రి దామోదరకు విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు.

ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్‌తో మరిన్ని సేవలు

ఆస్పత్రుల అప్‌గ్రేడేషన్ కోసం ఆయా మండలాల వాసుల ఆశలు నెరవేరనున్నాయి. అప్‌గ్రేడేషన్‌తో రోగులకు మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయి. చిన్నచిన్న వైద్యానికి సంగారెడ్డి రెఫర్ చేయకుండా స్థానికంగానే చికిత్సలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో గ్రామాలు, తండాలకు రహదారుల అభివృద్ధి, బీటీ రెన్యూవల్‌లకు చర్యలు చేపట్టారు.

మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష

ఇటీవల ఖేడ్ మున్సిపాలిటీపై ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేకంగా సమీక్షించారు. మున్సిపాలిటీలో ఏడాదికి రూ.2కోట్ల ఆదాయం రాగా రూ.3కోట్ల వ్యయం చేస్తున్న విషయం బయటపడటంతో ఎమ్మెల్యే ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. దీంతో లోతుగా ఆరా తీయగా సిబ్బందిని ఇష్టానుసారంగా నియమించుకోవడంతోనే ఈ విషయం వెల్లడైనట్లు సమాచారం. పట్టణంలో వసూలు చేస్తున్న పన్నుల వసూళ్లపై వ్యాపార్ల జోన్లు, ఇళ్లను గ్రేడ్‌లుగా విభజించి పన్నులు విధించాలని సూచించారు. అదేవిధంగా నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వం ద్వారా పట్టణాభివృద్ధి గ్రాంట్లకు ప్రతిపాదనలు పంపకపోవడం వంటి అంశాలపై ఆరా తీశారు. పట్టణంలో నీటికొరత లేకుండా ఉండేందుకు మంగల్‌పేట్ శివారులో భారీ సంప్ నిర్మాణం, ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణం గూర్చి ప్రణాళిక రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

రాజకీయ పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. విద్య, వైద్యపరంగా సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. పట్టణ అభివృద్ధిపై మరింత దృష్టి సారిస్తాం. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి.

– సంజీవరెడ్డి, ఎమ్మెల్యే, నారాయణఖేడ్

అభివృద్ధి పనులకు ఆమోదం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

పటాన్‌చెరు: అమీన్‌పూర్ పట్టణంలో రూ.2.98 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సభ్యులు సమావేశమయ్యారు. సమావేశానికి కమిషనర్ జ్యోతిరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ నందారం నరసింహగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్చించి, రోడ్లు, అండర్ డ్రైనేజీ అభివృద్ధికి సభ్యుల సమ్మతం మేరకు రూ.2.98 కోట్ల నిధులు కేటాయించి పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. కౌన్సిల్ సభ్యులు వారి వార్డుల్లో ఉన్న రోడ్లు, నీటి సరఫరా పైప్‌లైన్‌కు సంబంధించిన పనులను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుభాకాంక్షలు



మంత్రి దామోదరకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్ క్రాంతి



కలెక్టర్ క్రాంతికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ రూపేశ్

సంగారెడ్డి టౌన్: ఇటీవల కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరు క్రాంతి శుక్రవారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు.

సంగారెడ్డి: తెలంగాణ బధిరుల ఉద్యోగులు కలెక్టర్ క్రాంతిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కలెక్టర్‌ను కలిసినవారిలో జిల్లా బధిరుల ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సునీల్ దత్, ఉపాధ్యక్షులు కరుణాకర్, రజని, ప్రధాన కార్యదర్శి సాయికుమార్, కోశాధికారి పూర్ణచంద్రారెడ్డి, పబ్లిక్ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఈసీ మెంబర్ ప్రశాంత్ ఉన్నారు.

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరు క్రాంతిని శుక్రవారం ఎస్పీ రూపేష్ కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో ఆమెకు ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నారాయణఖేడ్: ఇటీవల నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వల్లూరు క్రాంతికి శుక్రవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, సీడీసీ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయండి



మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకుడు శ్రీనివాసరావు

హత్నూర(సంగారెడ్డి): ఈ నెల 7వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు తెలిపారు. హత్నూర మండలం దౌల్తాబాద్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు రామరాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగం, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. సీపీఎస్ విధానం రద్దుతో పాటు ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని, పెండింగ్ ఉన్న డీఏలు ఇవ్వాలని కోరారు. అనంతరం టీఎస్ యూటీఎఫ్ హత్నూర మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా రామరాజు (దౌల్తాబాద్), ప్రధాన కార్యదర్శిగా భీమ్రావు (వడ్డేపల్లి), ఉపాధ్యక్షుడిగా శివశంకర్ (సిరిపురం), మాధవి (గోవిందరాజుపల్లి), కోశాధికారిగా రాజు(సిరిపురం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు అరుణశ్రీ, లీలాకుమారి, నర్సింహులు, వెంకటేశ్వర్లు, తిరుపతి, రమేష్ పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన నేతలు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను తెల్లాపూర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్పీకర్‌ను కలిసినవారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబుగౌడ్, వాజీద్ ఉన్నారు.

మట్టి అక్రమ తరలింపు



జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని రాళ్లకత్వ, కొడకంచి గ్రామాల నుంచి కొంతమంది అక్రమార్కులు మట్టిని తరలిస్తున్నారు. మట్టిని శివానగర్‌లోని ఎల్‌ఈడీ పరిశ్రమలకు మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. వారం రోజుల నుంచి మట్టి తరలుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవటంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మట్టి తరలింపుతో గ్రామాల్లో దుమ్ము పేరుకుపోతోందని, మట్టి తరలింపును అడ్డుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

సదాశివపేట(సంగారెడ్డి): పట్టణంలోని అయ్యప్ప మందిరంలో అయ్యప్ప మహాపడిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గురుస్వామి మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్ ఆధ్వర్యంలో అభిషేకం, మహా పడిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమనాయుడు, గోనే శంకర్, సుధాకర్, ఇరుముడితో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్పస్వాములు శబరిమలకు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయుడుస్వామి, ఆదినారాయణ, శ్రీహరిస్వామి, మొగులయ్య స్వామి, పట్టణ పరిధిలోని భక్తులు, అయ్యప్ప స్వాములు హాజరయ్యారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కొండాపూర్(సంగారెడ్డి): ఎల్ఎల్ఎన్ సామర్థ్యాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు బోధిస్తూ వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి భీంసింగ్ తెలిపారు. మండల పరిధిలోని తొగర్‌పల్లి పాఠశాలలో శుక్రవారం ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి నెల విద్యార్థుల ప్రగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జయలక్ష్మి, పర్యవేక్షణ అధికారి అనురాధ, ఆర్పీలు గణేష్‌రావు, సురేష్, స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బీడీఎల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం పాటి గ్రామ శివారులోని ఓఆర్ఆర్‌పై గురువారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు సదరు వ్యక్తిని సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. మృతుడికి సంబంధించిన బంధువులు ఉంటే బీడీఎల్ పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా విశేష స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా అర్హులైవారి నుంచి సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



నారాయణఖేడ్: జూకల్ గ్రామంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి: బొమ్మారెడ్డిగూడెంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు



రామచంద్రాపురం: ఈదుల నాగులపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు



ఝరాసంగం: చీలమామిడిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీఓ వెంకారెడ్డి, ప్రజాప్రతినిధులు



సంగారెడ్డి టౌన్: తాళ్లపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రజాప్రతినిధులు



జిన్నారం: బొల్లారంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజారాణి



జహీరాబాద్ టౌన్: మహీంద్ర కాలనీలో దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

రిజిస్ట్రేషన్, లైసెన్స్ లేకుంటే చర్యలు

జోగిపేట(అందోల్): రిజిస్ట్రేషన్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారికి కఠిన చర్యలు తీసుకుంటామని జోగిపేట ఎస్ఐ అరుణ్‌కుమార్‌గౌడ్ హెచ్చరించారు. జోగిపేట పట్టణంలో పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీలలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరు పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా రవీందర్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా రవీందర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామన్నారు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు ఆశీర్వాదం



క్యాంపు కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి: ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ విజయం సాధించిన తరువాత మొదటిసారిగా క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయంలోకి అడుగు పెట్టారు. వైకుంఠపురం ప్రధాన అర్చకులు వరదాచార్యులు చింతా ప్రభాకర్‌ను ఆశీర్వదించారు.

వాహనాలకు నెంబర్‌ప్లేట్ తప్పనిసరి

సదాశివపేట(సంగారెడ్డి): వాహనాలను కొనుగోలు చేసిన తరువాత తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌తో పాటు వాహనానికి నెంబర్‌ప్లేట్ ఉండాలని సీఐ నవీన్‌కుమార్ సూచించారు. నెంబర్‌ప్లేట్ లేని వాహనాల, ట్యాంపరింగ్ నెంబర్ కలిగిన వాహనాలు, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా తాత్కాలిక నెంబర్‌తో తిరుగుతున్న వాహనాలను గుర్తించేందుకు స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి వాహనదారులకు అవగాహన కల్పించారు.

సమావేశాలను సద్వినియోగం చేసుకోండి

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని మండల్ నోడల్ అధికారి వహీద్ పాషా అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండలంలోని పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ చర్చించిన అంశాలను పాఠశాలలో విద్యాబోధనకు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు షాహనాజ్ ఫాతిమా, శోభారాణి, విద్యాసాగర్, ఆర్పీలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

కె. చంద్రారెడ్డి -9912220353

కె. సంగారెడ్డి -9010294400